ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

మంగళవారం, ఏప్రిల్ 07, 2026



కొండగట్టు అంజన్న ఆలయానికి

# గజవాహనం విరాళం



**మల్యాల, ఏప్రిల్ 06(విజన్ ఆంధ్ర):** జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి భక్తులు శ్రీకాంత్–లత దంపతులు భక్తి భావంతో విలువైన గజవాహనాన్ని సమర్పించారు. ఈ గజవాహనం సుమారు రూ. 80,000 విలువ కలిగి ఉండగా, స్వామివారి సేవల కోసం ప్రత్యేకంగా అందజేశారు .సోమవారం సాయంత్రం ఆలయ కార్య నిర్వహణాధికారి అంజనారెడ్డి కి ఈ గజవాహనాన్ని భక్తులు అధికారికంగా అప్పగించారు. ఆలయంలో జరిగే ఉత్సవాలు, ప్రత్యేక పూజల సందర్భంగా స్వామివారి సేవలో ఈ గజవాహనం ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమంలో స్థానాచారి కపిందర్, ఆలయ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు సమర్పించిన ఈ విరాళాన్ని ఆలయ అధికారులు అభినందిస్తూ, స్వామివారి ఆశీస్సులు వారికి లభించాలని కోరారు

# కవల ఆడపిల్లల హత్య కేసు ఛేదించిన పోలీసులు

## కన్నతండ్రితో సహా నలుగురు నిందితుల అరెస్ట్

**కొత్తపల్లి ఏప్రిల్ 06, విజన్ ఆంధ్ర :** సొంత బిడ్డలనే కాలయముడిలా మారి బావిలో ముంచి చంపిన దారుణ ఘటనలో కన్నతండ్రితో పాటు అతనికి సహకరించిన కుటుంబ సభ్యులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వెల్లడించారు. కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ కి చెందిన కచ్చు శ్రీశైలం (28), ప్రతిమ మెడికల్ కాలేజీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. 2020లో మౌనికతో ఇతనికి వివాహం కాగా, 2022లో వీరికి కవల ఆడపిల్లలు (గీతంశి, గీతన్విక) జన్మించారు. అయితే మొదటి నుండి మగపిల్లవాడు కావాలని కోరుకున్న శ్రీశైలంకు, ఆడపిల్లలు పుట్టడం ఇష్టం లేదు. సుమారు 2 కోట్ల విలువైన ఆస్తి ఆడపిల్లల పెళ్లిళ్లకే సరిపోతుందని భావించిన శ్రీశైలం, తన తల్లిదండ్రులు అశోక్, లావణ్య మరియు తమ్ముడు రాకేష్‌తో కలిసి పిల్లలను అడ్డు తొలగించుకోవాలని పథకం వేశాడు. ?ఏప్రిల్ 3న, పథకం ప్రకారం నిందితుడు శ్రీశైలం



తన భార్యను ఇంట్లోనే ఉండమని చెప్పి, బలవంతంగా ఇద్దరు కుమార్తెలను మోటార్ సైకిల్‌పై పొలం వద్దకు తీసుకెళ్లాడు. చుట్టుపక్కల ఎవరూ లేని సమయం చూసి, నలుగురు నిందితులు ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారం, శ్రీశైలం ఇద్దరు చిన్నారులను వ్యవసాయ బావిలోకి తోసివేశాడు. నీటిలో మునిగిపోతున్న గీతంశి ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతుండగా, తనే బావిలోకి దిగి ఆమెను నీటిలో ముంచి ఊపిరాడకుండా చేసి చంపేశాడు. ?అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు, పిల్లలను కాపాడబోతున్నట్లుగా నటిస్తూ కేకలు వేశాడు. ?నిందితుడి ప్రవర్తనపై అనుమానం వచ్చిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితులు గోపాల్‌పూర్‌లో తలదాచుకున్నట్లు గుర్తించారు. ఆదివారం (ఏప్రిల్ 5) మధ్యాహ్నం నిందితులను అదుపులోకి తీసుకోగా, వారు తమ నేరాన్ని అంగీకరించారు. కచ్చు శ్రీశైలం (తండ్రి) కచ్చు అశోక్ (తాత) ?కచ్చు లావణ్య (నానమ్మ) ?కచ్చు రాకేష్ (బాబాయ్) లను పోలీసులు అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన గ్లామర్ మోటార్ సైకిల్ మరియు ఒక వివో మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ?నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన రూరల్ ఏసీపీ విజయ కుమార్, సీఐ నిరంజన్ రెడ్డి మరియు సిబ్బందిని కరీంనగర్ సీపీ గౌష్ ఆలం అభినందించారు. గ్రామంలో ఉద్రిక్తతలు తలెత్తకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బిజెపి సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో

# పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



.

**కరీంనగర్,(విజన్ ఆంధ్ర) మార్చ్ 06,**

భారతీయ జనతా పార్టీ కరీంనగర్ సెంట్రల్ జోన్ కన్వీనర్ తణుకు సాయి కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం రోజున కరీంనగర్ లోని టవర్ సర్కిల్ లో 47వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జోన్ కన్వీనర్ తణుకు సాయి కృష్ణ ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. 1980 ఏప్రిల్ 06 తేదీన అటల్ బీహార్ వాజ్ పాయ్ నేతృత్వంలో ఏర్పడిన బిజెపి దేశభక్తి, జాతీయవాదము, ఏకాత్మత మానవతావాదము , అంత్యోదయ మార్గంలో ప్రయాణిస్తుందన్నారు.. దేశభక్తి, జాతీయభావము కలిగిన కార్యకర్తలు బిజెపిలోనే ఉంటారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు రాజకీయ విలువలతో పాటు, సామాజిక స్పృహ సేవా తత్పరత కలిగి , పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, 66వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్, కే పీ చంద్ర, గొట్టేముక్కుల ఉమారాణి ,తాటి ప్రభావతి, జిల్లా కోశాధికారి వైద రామానుజం నాయకులు లడ్డు ముందడ, పుప్పాల రఘు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేటు విద్యాసంస్థల ఇష్టారాజ్యం




- రోడ్లపై వాహనాలు నిలిపి ట్రాఫిక్ జామ్ కు ఆస్కారం
- గంటల తరబడి రోడ్డుపైనే వాహనాల నిరుపేద
- ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు
- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు

**మెట్ పల్లి ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర):** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో ప్రైవేటు విద్యాసంస్థల వ్యవహారం ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్, కళాశాల వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారులపై గంటల తరబడి నిలిపివేయడంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. కళాశాలలో, పాఠశాలల వద్ద సరైన పార్కింగ్ సదుపాయాలు లేకపోవడం, అలాగే నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా వాహనాలను రోడ్లపైనే నిలిపివేస్తున్నారు. దీనివల్ల ఇతర వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతూ, గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో పరిస్థితి అధ్వాన్నంగా మారుతోంది. రోడ్లపై అడ్డంగా నిలిపిన స్కూల్ బస్సులు, వ్యాన్లు రాకపోకలకు ఆటంకంగా మారి ప్రమాదాలకు కూడా కారణమవుతున్నాయి. అత్యవసర సేవలకు సంబంధించిన వాహనాలు కూడా ఈ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యపై పలుమార్లు స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ, సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ప్రైవేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకొని, సరైన పార్కింగ్ సదుపాయాలు కల్పించాలనే డిమాండ్ ప్రజల నుంచి వినిపిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు కోరుతున్నారు. ఉమారాణి ,తాటి ప్రభావతి, జిల్లా కోశాధికారి వైద రామానుజం నాయకులు లడ్డు ముందడ, పుప్పాల రఘు తదితరులు పాల్గొన్నారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## రైతులు రహదారిపై ధాన్యాన్ని ఎండబెట్టవద్దు

**చిగురుమామిడి ఎస్.ఐ దూలం పృధ్విధర్ గౌడ్**



**విజన్ ఆంధ్ర :చిగురుమామిడి**
రైతులు తమ ధాన్యాన్ని రహదారులపై ఎండబెట్ట వద్దని చిగురుమామిడి ఎస్.ఐ దూలం పృధ్విధర్ గౌడ్ కోరారు.రహదారులపై ధాన్యం పోయడం వలన రాకపోకలకు ఆటంకం కలగడమే కాకుండా, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. బొమ్మనపల్లి నుండి రేకొండ దారిలో రహదారిపై తమ పంటలను పోసిన రైతులతో మాట్లాడి వెంటనే వాటిని తొలగించాలని సూచించారు .రైతులందరు తమ ధాన్యాన్ని రోడ్లపై పోయకుండా తగిన ఖాళీ ప్రదేశాలలో ఎండబెట్టాలని కోరారు. ఎవరైనా రహదారులపై ధాన్యాన్ని పోస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అందువల్ల ప్రతి రైతు ఈ విషయాన్ని గమనించి సహకరించలని ఎస్.ఐ కోరారు

## శాత్రాజుపల్లిలో నూతన సబ్‌స్టేషన్‌కు భూమిపూజ...

**ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యాల దిశగా అడుగు**



**ముత్తారం,ఏప్రిల్ 6 (విజన్ ఆంధ్ర)**

తెలంగాణ ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ శాత్రాజుపల్లిలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ కొబ్బరికాయ కొట్టి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణంతో గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్ రావు,సబ్ ఇంజనీర్ సంతోష్ రెడ్డి,ఏఈ రాజేంద్ర ప్రసాద్,జిల్లా సెక్రటరీ చంద్రమౌళి,ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య,ఏఎంసీ డైరెక్టర్ బుచ్చం రావు,కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మాజీ పాక్స్ చైర్మన్ యాదగిరి రావు,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,యూత్ అధ్యక్షుడు కారుపకాల శ్రీకాంత్,వార్డు సభ్యుడు ముంజం అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బోడ బాపు,సీనియర్ నాయకులు తూటి రఫీ,పీక శంకర్, తాటిపాముల శంకర్,డాక్టర్ చారి తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటి ఆపరేషన్ బస్సును ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**ముత్తారం,ఏప్రిల్ 6 (విజన్ ఆంధ్ర)**

మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు వర్థంతి సందర్భంగా ముత్తారం మండలంలో ఈ నెల 3,4 తేదీల్లో శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో,హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షల్లో ఆపరేషన్ అవసరం ఉన్న రోగులను గుర్తించారు.ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు,కంటి ఆపరేషన్ అవసరమైన రోగులను నిర్ణయించిన తేదీల ప్రకారం హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించేందుకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు.ఈ బస్సును ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, సింగల్ విండో మాజీ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, వార్డు సభ్యులు చందు, దేవేందర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






## వడ్ల కొనుగోలు కేంద్రం మంజూరు చేయండి

**మల్యాల, ఏప్రిల్ 06(విజన్ ఆంధ్ర):**

ప్రముఖ యూట్యూబ్ కళాకారిణి, 'మై విలేజ్ షో' ఫేమ్ గంగవ్వ తన గ్రామ సమస్యల పరిష్కారం కోసం ప్రజా క్షేత్రంలోకి వచ్చారు.జగిత్యాల జిల్లా మల్యాల మండలం లంబాడిపల్లె గ్రామానికి ఐకేపీ సెంటర్ మంజూరు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన 'ప్రజావాణి' కార్యక్రమంలో కలెక్టర్ సత్యప్రసాద్‌ను ఆమె కలిశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు పండించిన వడ్లను అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వడ్లను భూమిపై ఆరబోసుకోవడం కష్టంగా మారిందని, తగిన వసతులు లేక రైతులు అవస్థలు పడుతున్నారని ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పక్క గ్రామానికి చెందిన గుట్ట భూమి విషయంలో తరచూ తగాదాలు ఏర్పడుతున్నాయని, దీనివల్ల గ్రామంలో అశాంతి నెలకొంటోందని వివరించారు.మా గ్రామంలో రైతులు పండించిన వడ్లు అమ్ముకోవడానికి తిప్పలు పడుతున్నారు. ఐకేపీ సెంటర్ ఉంటే అందరికీ సౌకర్యంగా ఉంటుంది. అలాగే భూమి సమస్యలను పరిష్కరించి, సెంటర్ కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలి అని గంగవ్వ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..!

**కొత్తపల్లి , ఏప్రిల్ 06, విజన్ ఆంధ్ర :**



భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వ ర్యంలో 20వ డివిజన్ రేకుర్తిలో పార్టీ శ్రేణులతో కలసి భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష క్రించారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు గోదారి నరేష్, గడ్డం రాజేష్, గుంటి వినీత్, జుట్టు మమత, మారుపాక సుకన్య తదితరులు పాల్గొన్నారు


## ఓడేడు గ్రామంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**ముత్తారం,ఏప్రిల్ 6(విజన్ ఆంధ్ర)**
ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ యువ మోర్చా రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి హరీష్ రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మారం శ్రీనివాస్, సీనియర్ నాయకులు పెయ్యాల కుమార్, ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్, వార్డు సభ్యులు ఐద రమేష్, ఓరుగంటి రవీందర్, బియ్యాని శ్రీనివాస్, కసిహొజ్జుల మల్లయ్య, ఎర్రం సది తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు పరిష్కరిస్తా..

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**

జగిత్యాల ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర ):



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్య క్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎండపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటిల్లో నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయాలని ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తర్వాత పార్టీలకు తీతంగా ప్రజల సమస్యలు పరిష్కరించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి వచ్చి సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఎండపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి అందజేశారు. వివిధ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్న 78 మంది లబ్ధిదారులకు రూ. 25.40 లక్షల విలువైన చెక్కులను మంత్రి ఈ సందర్భంగా అందజేశారు. ముగ్గురు దివ్యాంగులకు మంత్రి స్కూటిలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేశారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY



## ఘనంగా ఆవిర్భావ వేడుకలు

**మల్యాల, ఏప్రిల్ 06(విజన్ ఆంధ్ర):** మల్యాల మండల కేంద్రంలో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవశీ సందర్భంగా పార్టీ జెండా ను మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆవిష్కరించారు...వారు మాట్లాడుతూ 1980లో కేవలం ఇద్దరు ఎంపీ లతో ప్రారంభ మైన పార్టీ దినదినాభివృద్ధి చెందుతూ మోదీ అమితాషా గారి నాయకత్వం లో మూడు సార్లు అధికారంలోకి వచ్చే లాగే ఎదగడం జరిగింది. ఎందరో మంది కార్యకర్తల కృషి ఫలితంగా ప్రపంచలోనే అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టిగా ఎదిగిందని అన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడా ఖచ్చితంగా అధికారం లోకి వస్తుందని అన్నారు.. మల్యాల మండలంలోని 19 గ్రామాలకు గాను 16 గ్రామాల్లో జండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో బొట్ల ప్రసాద్. జనగాం రాములు. జిల్లాల రమేష్. గాండ్ల భూమేష్. గుండేటి గంగారం. సంఘ శంకర్. జవ్వాజి రాజ్ కుమార్. నీలం రవి. ముకుంద గంగాధర్. దుమ్మటి తిరుపతి. పులి సంకీర్త్. గంగిశెట్టి రాజేశం. బట్టు రవి. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## బీజేపీ 46వ ఆవిర్భావ వేడుకలు

### - పార్టీ జెండా ఆవిష్కరించిన నాయకులు



**వేములవాడ, ఏప్రిల్ 06(విజన్ ఆంధ్ర ):** వేములవాడ రూరల్ మండల పరిధిలోని వట్టెంల గ్రామంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ వేడుకలను పార్టీ కార్యకర్తలు, నాయకులు సోమవారం ఘనంగాని ర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.కేవలం రెండు ఎంపీ స్థానాలతోప్రస్థానాన్నిప్రారంభించిన భారతీయ జనతా పార్టీ, నేడు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించడం పార్టీ యొక్క బలమైనసిద్ధాంతాలకునిదర్శనమన్నారు. దశాబ్దాలుగా తమ జీవితాలను త్యాగం చేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ఈ సందర్భంగా వారు పేరుపేరునాకృతజ్ఞతలుతెలిపారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధిపథంలో దూసుకుపోతోందని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు నందగిరి రాహుల్ గౌడ్, మంద రాజేందర్, ముష్కం సంజు, సింగర్ వేణి హరీష్, బసరవేని రమేష్, గుడి ఉదయ్, బి. ప్రసాద్, ముద్దం వంశి, పులి అంజి పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

### -ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 123




జగిత్యాల ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర జిల్లా బ్యూరో): ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ మాట్లాడుతూపలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 123ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

### పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర జిల్లా బ్యూరో):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**విజన్ ఆంధ్ర,ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు మరియు ఉప సర్పంచ్ రంజిత్ కుమార్ రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి హాజరై మాట్లాడారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు సొంత గృహం కలగడం ఆనందకరమని తెలిపారు.ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ ఉప సర్పంచ్ విజయ్, హౌసింగ్ ఏఈ కొండల్ రెడ్డి, కొప్పు రమేష్, పిట్ల సురేష్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి మరియు స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు




**వేములవాడ, ఏప్రిల్ 06( విజన్ ఆంధ్ర ):**

వేములవాడ రూరల్ భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు బురుగుపల్లి పరమేష్ ఆధ్వ ర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పాలన వ్యతిరేకిస్తూ 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ ఏర్పడిన నాటి నుండి అంచలంచలుగా ఎదుగుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా అవతరించడానికి తోడ్పడిన మహా నేతలకు నివాళులు అర్పించారు. ఇద్దరు ఎంపీల నుండి అటల్జీ నేతృత్వంలో ప్రభుత్వాన్ని స్థాపించి నేటి నరేంద్ర మోడీ నాయకత్వంలో సబ్కా సాత్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ అనే సిద్ధాంతంతో జాతి మత కుల భేదంలేకుండాదేశంలోని ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలను దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న రాజకీయ పార్టీ కేవలం బిజెపి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, హనుమాజీపేట సర్పంచ్ జంకె మధు,ఎదురుగట్ల సర్పంచ్ కదారి తిరుపతి, నమిలి గుండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీ కృష్ణ,వెంకటం పల్లి మాజీ ఉప సర్పంచ్ ఆవునూరు తిరుపతి, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, మండల ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ, లింగంపల్లి కుంటయ్య,బూత్ అధ్యక్షులు కల్లెడ్ల నరేష్, విజయ్, కంచరపుల మహేష్,సీనియర్ నాయకులు చింతకుంట గౌతమ్, ఎంద్ర్యాల రాజు, శ్రీహరి, సండేసారి శ్రీనివాస్, చీకోటి రాకేష్, సారా బాలయ్య, ఎంద్రాల నవీన్, ఎంద్రాల ప్రవీణ్, నేరెళ్ల మహేష్, లింగాల పెద్ద అంజి, లింగాల చిన్న అంజి, ఎంద్రాల నర్సింగం, దుద్దేటి ఎల్లయ్య, పంచెరుపుల సురేష్, దుద్దేటి వర్ధన్, దుద్దేటి శివ నాయకులు పాల్గొన్నారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

# గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకం

**- కందుగుల గ్రామ ఉపసర్పంచ్ మండ సతీష్**

**విజన్ ఆంధ్ర,హుజురాబాద్ (ఏప్రిల్ 06)**

గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని కందుగుల గ్రామ ఉపసర్పంచ్ మండ సతీష్ అన్నారు. సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు జనరల్ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సతీష్ మాట్లాడుతూ... పంచాయతీ సమావేశాలలో తీర్మానాలను ప్రవేశపట్టడంలో వార్డు సభ్యులకు అధికారం ఉంటుందన్నారు. పంచాయతీ రికార్డులను సైతం పరిశీలించవచ్చునని చెప్పారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఐక్యంగా ఉండి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. పంచాయతీరాజ్ చట్టంపై వార్డు సభ్యులు అవగాహన పెంచుకోవాలన్నారు. వార్డు సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవలన్నారు. వార్డుల్లోని పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. గ్రామ పంచాయతీల్లో వార్డు సభ్యుడు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని సమన్వయం చేసుకుంటూ అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.




## ఆలిండియా సైనిక్ స్కూల్ లో

# సీటు సాధించిన విజ్ డమ్ స్కూల్ విద్యార్థి

**రాయికల్ : ఏప్రిల్06: (విజన్ ఆంధ్ర)**

పట్టణంలోని విజ్ డమ్ హై స్కూల్ కి చెందిన పడకంటి ఓంకార్ (గ్రా/శీ గోవర్ధన్ ) అనే విద్యార్థి జనవరి 18 తేదీన జరిగిన ప్రవేశ పరీక్ష లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మార్చి 5 న వెలు వడిన మొదటి రౌండు ఫలితాలలోనే ఆలిండియా సైనిక్ ప్రవేశ పరీక్ష లో ఉత్తమ ర్యాంక్ సాధించి సైనా ఇంటర్నేషనల్ సైనిక్ స్కూల్ మధ్యప్రదేశ్ లో సీటు సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మొదటి రౌండ్ లోనే సీటు సాధించిన ఓంకార్ ను సన్మానించి మాట్లాడారు. నర్సరీ నుండి నేటి వరకు మా పాఠశాలలోనే విద్యనభ్యసించిన విద్యార్థి సైనిక్ స్కూల్ సీట్ సాధించడం గర్వకారణం అని, సైనిక్ స్కూల్స్ అంటే భారతదేశంలో రక్షణ దళాలలో చేరాలని ఆశించే విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విద్యాసంస్థలు, ఈ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి విద్యతో పాటు క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసే విధంగా శిక్షణ ఇస్తారు. ఇక్కడ చదివిన విద్యార్థులు భవిష్యత్తులో ఎన్ డి ఏ ద్వారా ఆర్మీ, నేవీ,



ఎయిర్ ఫోర్స్‌లో చేరేందుకు మంచి అవకాశాలను పొందుతారు, అందువల్ల ఈ పాఠశాలలు దేశ సేవకు విద్యార్థి దశ నుంచి సిద్ధం చేసే ముఖ్యమైన సంస్థలుగా గుర్తింపు పొందాయని, వాటిలో మా పాఠశాలకు చెందిన విద్యార్థి చేరడం అభినందనీయం అని అన్నారు. ఓంకార్ ను డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.




## టాలెంట్ టెస్ట్‌లో రిజ్వాన్ ప్రథమ స్థానం

**విజన్ ఆంధ్ర,ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల స్థాయి 5వ తరగతి టాలెంట్ టెస్ట్ పరీక్ష విజయవంతంగా నిర్వ హించబడింది. ఈ పరీక్షకు మండలంలోని మొత్తం 33 పాఠశాలల నుండి 111 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలో ఆవునూరు ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థి ఎం.డి. రిజ్వాన్ 50 మార్కులకు గాను 43 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా ఆయనకు గోల్డ్ మెడల్‌తో పాటు రూ.1000 నగదు బహుమతిని మండల విద్యాధికారి రాజిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ పాముల స్వామి గౌడ్, ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. విజేత విద్యార్థిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ప్రాణం కాపాడిన యువకులు

**విజన్ ఆంధ్ర,ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పో తుగల్ గ్రామానికి చెందిన యువకులు సిద్ది పేటకు చెందిన యువకులు మానవత్వాన్ని చాటుతూ అత్యవసర సమ యంలో రక్తదానం చేసి ఒకరి ప్రాణాన్ని కాపాడారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి అత్యవసరంగా రక్తం అవసరం ఏర్పడడంతో మ్యాకల నరేష్ మరియు ఈరుగు నరేష్,సాయి కృష్ణ, నవీన్, నరేష్ లు వెంటనే స్పందించి సహాయం అందించారు. సోమవారం రోజున వారు సిద్దిపేట లోని ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేసి బాధితుడికి ప్రాణాధారం అయ్యారు. ఈ సేవా కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మరియు ప్రజలు మాట్లాడుతూ, ఇలాంటి సమయంలో ముందుకు వచ్చి సహాయం చేయడం గొప్ప విషయమని, యువతకు ఇది ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. రక్తదానం మహాదానం అని, ప్రతి ఒక్కరూ అవసర సమయంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాయికల్: ఏప్రిల్ 06: (విజన్ ఆంధ్ర):

భారతీయ జనతా పార్టీ (భాజపా) రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివాజీ చౌక్ ప్రాంగణంలో పార్టీ జెండాను పట్టణ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాజపా ఆవిర్భవించి 45 సంవత్సరాలుగా ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన రాజకీయ పార్టీగా ఎదిగిందన్నారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో భాజపా పనిచేస్తోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం పలు అత్యుత్తమ పథకాలను అమలు చేస్తూ ప్రగతి బాటలో నడుస్తున్న ఏకైక పార్టీ భాజపానేనని పేర్కొన్నారు.. అలాగే పట్టణ ప్రజలకు భాజపా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ త్వరలోనే రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా కౌన్సిలర్లు కల్లేడ ధర్మపురి, పుర్రె శ్రీధర్, కునారపు మానస భూమేష్, వేముల మౌనిక రాము, తోపారపు ప్రశాంతి సురేష్, పట్టణ నాయకులు సతీష్ సామల, చంద రమేష్, కైరం సుదర్శన్, ప్రధాన కార్యదర్శి బన్న సంజీవ్, ఉపాధ్యక్షుడు కడర్ల శ్రీనివాస్, ఏళ్ళగౌడ్, అల్లె నర్సయ్య, సింగని సతీష్, భూత్ అధ్యక్షులు మూగల రవితేజ, పల్లికొండ భీమలింగం, దాసరి సంతోష్, అందె శంకర్, ఆడేపు రాజీవ్, దేవల్ల రవీన్, బీజేవైఎం నాయకులు పల్లికొండ నరేష్, మచ్చ గంగరాజం మాధవ్, పల్లికొండ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY



# గోమాత సేవలో డాక్టర్ రఘు

**మెట్‌పల్లి ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర):**
నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు మెట్‌పల్లి పట్టణంలోని చెన్నకేశవనాథ స్వామి ఆలయం వద్ద ఉన్న గోమాతలకు పండ్లను తినిపిస్తూ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాతలను ప్రేమతో సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు.గోవులు భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయని, గోమాతను పూజించడం ద్వారా ఆధ్యాత్మిక శాంతి కలుగుతుందని డాక్టర్ రఘు అన్నారు. గోవులను కాపాడటం, వాటికి ఆహారం అందించడం వంటి సేవలు సమాజానికి మేలుకలిగించే పుణ్యకార్యాలు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు పాల్గొని గోసేవలో భాగస్వాములయ్యారు. డాక్టర్ రఘు గారి సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరుతున్నారు

# ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**మల్యాల, ఏప్రిల్ 06(విజన్ ఆంధ్ర):**

మల్యాల మండలం రాజారాం గ్రామంలో ప్రజపాలనలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి శాసనసభ్యులు సత్యం పోచంపెల్లి కవిత బాలరాజు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్య క్రమనికి హాజరై వారికి అభి నందనలు తెలియజేస్తూ వారికి సారె అందజేశారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఎంపిఓ ఆమని, ఆర్ఐ తిరుపతి మరియు మండల పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి రాజారాం సర్పంచ్ గుర్రం విజయ్ ఉపసర్పంచ్ శ్రీనివాస్,మరియు ఏడిపల్లి రాజు రెడ్డి, సర్పంచులు మిలిటరీ శ్రీనివాస్, దారం ఆదిరెడ్డి, జిల్లా యువజన పార్టీ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ గారు నేరెళ్ల సతీష్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు



# బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం

మేడిపల్లి / భీమారం, ఏప్రిల్ 6 ( విజన్ ఆంధ్ర ) :
భీమారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నాగం శివకుమార్, బిజెపి పార్టీ మహానేతలకు ముందుగా ఘన నివాళులు అర్పిస్తూ.. బిజెపి పార్టీ జండాను ఆవిష్కరించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బిజెపి పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీ మరింత బలపడాలని, బిజెపి పార్టీ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడినప్పటి నుండి కార్యకర్తల శక్తితో ఎదుగుతూ.. దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించిందని, ప్రారంభ దశలో కేవలం 2 ఎంపీ స్థానాలతో మాత్రమే ప్రస్థానం ప్రారంభించిన పార్టీ, క్రమంగా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ తన బలం పెంచుకుందని, అటల్ బిహారీ వాజపేయి నాయకత్వం కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా బీజేపీ తన సత్తాను చాటిందని, అనంతరం నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అఖండ విజయాలను సాధిస్తూ పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దేశ అభివృద్ధికి కొత్త దిశను చూపుతోందని, “సబ్కా సాథ్ -- సబ్కా వికాస్ ( సబ్కా విశ్వాస్ ) అనే సిద్ధాంతంతో అన్ని వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని బీజేపీ ముందుకు సాగుతోందని, చిన్న స్థాయి నుండి ప్రారంభమై ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా




ఎదిగిన బీజేపీ ప్రయాణం ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలుస్తోందని అన్నాడు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు ముంజ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాచకొండ వేణు, బూత్ అధ్యక్షులు బద్దం జలపతి రెడ్డి, పల్లి భీమయ్య, రాజిరెడ్డి, పవన్ రెడ్డి, గంగారం, మల్లేష్, సాగర్, మధు, మహిపాల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



మేడిపల్లి / భీమారం, ఏప్రిల్ 6 ( విజన్ ఆంధ్ర ) :
మేడిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులు అయిన క్యాతం లక్ష్మి 60,000/- రూపాయలు, బొంగోని లక్ష్మి 27,500/- రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, సీనియర్ నాయకులు ఉరుమడ్ల నరసయ్య, మాజీ ఎంపిటిసి దాసరి శంకర్, కుంట నారాయణ, యూత్ సభ్యులు మార్గం నవీన్, మధు, చందు, రాజేందర్, దేవగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని మర్యాదపూర్వకంగా కలిసిన చెన్నమనేని సత్యరావు

**మేడిపల్లి / భీమారం, ఏప్రిల్ 6 ( విజన్ ఆంధ్ర ) :**
మేడిపల్లి మండలానికి చెందిన చెన్నమనేని సత్యరావు ఇటీవల బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా నియమితులైన సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుని ఆదివారం రోజున హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ సర్పంచ్ లు, బీజేపీ కార్యకర్తలు, ఏనుగుల లచ్చయ్య, దుంపల మనోజ్ రెడ్డి, కోటగిరి లింగం, జంగా మధుకర్, దుంపెట తిరుపతి రాజ్, కార్కురి సత్యపాల్, భూమల్ల ధనుష్, అకునూరి శ్రీను, నాంపల్లి రాజు, వన్నెల శివానందం, అల్లాడి చిరంజీవి, బొడ్డు బక్కన్న హనుమండ్ల పృథ్వీ తదితరులు పాల్గొన్నారు

